మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

- ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, అబ్దుల్లా బలాల

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే బలాల

ఇఫ్తార్ విందులో రోజా విరమింపజేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

పహాడీషరీఫ్,ఏప్రిల్ 8: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలలో ఉండే ముస్లింలకు ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సౌద్ పటేల్, సయీద్ పటేల్ ఆధ్వర్యంలో తన నివాసంలో సోమవారం జల్‌పల్లి గ్రామంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సబితా ఇం ద్రా రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు సూరెడ్డి కృష్ణారెడ్డి, నంజ్యాల జనార్దన్, షేక్ అప్జల్,పల్లపు శంకర్,అర్జున్,మేరాజ్ ఖాన్,నాసెర్ అవల్గి,మన్నాన్ తది తరులు పాల్గొన్నారు.

సైదాబాద్, ఏప్రిల్ 8 : అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలోని పల్టన్ చౌరస్తాలో సోమవారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందుకు మజ్లిస్ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ, మలక్‌పేట నియోజక వర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ హైదరాబాద్ నగరంలో రంజాన్ మాసంలో ప్రజ లందరూ కుల, మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ఇఫ్తార్ విందులను ముస్లిం సోదరులకు ఇవ్వటంతో వారి మధ్య సోదర భావాలను, మతసామరస్యాన్ని పెంచుతుం దన్నారు. కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజ లతో కలిసి ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసుకోవటంతో ఎంతో సంతోషం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా అస దుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే బలాలకు మజ్లిస్ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ డివి జన్లకు చెందిన మజ్లిస్ కార్పొరేటర్లు, ఎంఐఎం పార్టీ నాయ కులు, కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

పల్టన్ చౌరస్తాలో..

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

ఇఫ్తార్ విందులతో ఐక మత్యత..

మలక్‌పేట, ఏప్రిల్ 20: ఇఫ్తార్ విందులు మత సామ రస్యానికి ప్రతీకలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లో లింగాల బస్వ రాజ్‌గౌడ్, లింగాల శ్రీనప్పగౌడ్, గొట్టిపర్తి సురేశ్‌గౌడ్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు అతి పవిత్రమైన మాసమని, ఈ మాసంలో ఉపవాస దీక్షలు చేసి అల్లాను ప్రార్థించటం ప్రత్యేకత న్నారు. రంజాన్ మాసంలో కుల, మతాల కతీతంగా అందరూ ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి మత సామర స్యాన్ని చాటుతారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఆప్యా యతలతో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ప్రజల మధ్య స్నేహ సంబంధాలను నెలకొల్పుతాయని పేర్కొన్నారు. అన్ని మతాల పండుగలను అందరూ కలిసి నిర్వహించు కోవటం హైదరాబాద్ నగర ప్రత్యేకతని, గంగా, జమున తెహజీబ్‌కు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. నిర్వాహకులు లింగాల బస్వరాజ్‌గౌడ్, లింగాల శ్రీనప్పగౌడ్, గొట్టిపర్తి సురేశ్‌గౌడ్‌లతోపాటు గడ్డిఅన్నారం పాల్గొన్నారు.

ఉగాది శుభాకాంక్షలు

బడంగ్‌పేట, ఏప్రిల్8: మహేశ్వరం నియోజక వర్గం ప్రజలకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కోట్లాది మంది ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, వారి జీవితాలలో నూతన వెలుగులు ప్రసాదించాలని ఆమె భగవంతుడిని కోరుకు న్నట్లు తెలిపారు. షడ్రుచుల సమ్మేళనం సంబు రాలు జరుపుకోవాలన్నారు. పంచాంగ శ్రావణం వసంత కోయిల గానంతో పాటు వచ్చేది తెలుగు వారి పండుగ అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరి కొత్త ఆశయాలు, ఆశలు, ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలన్నారు. ప్రజలం దరికీ శ్రీ క్రోది నామ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ

కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న చిలుకా ఉపేందర్‌రెడ్డి

ఆర్కేపురం, ఏప్రిల్ 8 : ఆర్కేపురం డివిజన్ యాదవనగర్ కాలనీలోని శ్రీ కృష్ణ దేవాలయంలో అమవాస్య సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ, ఆర్కేపురం డివిజన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామా జిక సేవ వేత్త చిలుకా ఉపేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జీహె చ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి వెంకటేశంగుప్తా, యాదగిరిరెడ్డి, ప్రొద్దుటూరి శ్రీనివాస్, మాడి శెట్టి నాగేంద్రయ్య, శ్రావణ్ కుమార్, ఉప్పల బాలశ్యామ్, వేణుగోపాల్ తది తరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలి

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న అధికారి శైలజ

కందుకూరు. ఏప్రిల్ 8 : ఉపాధి కూలీలకు వసతులను కల్పించాలని జిల్లా అదనపు డీఆర్‌డీఏ అధికారి శైలజ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని జైత్వారం గ్రామాన్ని సందర్శించి నర్సరీని పరిశీలించారు. నర్సరీలో మొక్కల పెంపకం గురించి పలు సూచనలను చేశారు. కూలీలకు ప్రభుత్వం రూ.300లకు పెంచిందని దానికి అనుగుణంగా కొలతల ప్రకారం పని చేయాల్సి ఉంటుందని కూలీలకు తెలిపారు. పని చేసే చోట కనీస వసతులను కల్పించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. టెంట్, మెడికల్, కిట్లు, తాగునీటి వసతలను కల్పించాలని సూచించారు. ఉపాధి కూలీలకు అడిగిన వెంటనే పనులను కల్పించాలని కోరారు. ప్రబుత్వం పెంచిన కూలీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాబ్ కార్డు ఉన్న వారికి పనులను కల్పించడం కోసం కృషి చేయాలని కోరారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరిత, ఏపీఓ రవీందర్‌రెడ్డి, టీఏలు రవికుమార్, తిరుతిరావు, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు పాల్గొన్నారు.

బీజేపీని చిత్తుగా ఓడించాలి

వనస్థలిపురం, ఏప్రిల్ 8 : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించాలని కాంగ్రెస్ మల్కా జిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి కోరారు. సోమవారం వనస్థలిపురంలోని పలు పార్కు ల్లో పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీతో కలిసి మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ దేశంలో విచ్చి న్నకర రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ప్రధాని కొంతమంది పెట్టుబడిదారులకు తొత్తుగా మారి దేశ సంపదను దోచిపెడుతున్నారన్నారు. ప్రజల మధ్య విద్వే షాన్ని పెంచి పోషిస్తున్న బీజేపీని చిత్తుగా ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్య క్షులు కుట్ల నర్సింహ యాదవ్, మకుటం సదాశివుడు, మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి, ఈశ్వరమ్మ యాదవ్, మల్లారపు శాలిని, రామారావు, వేణు, శ్రీని వాస్‌గౌడ్, వేములయ్యగౌడ్, స్వర్ణమాధవి, ఉమేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డి, మధుయాష్కి

ఆదివాసులకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు అభినందనీయం

కృతజ్ఞతలు తెలుపుతున్న ఆదివాసి సంఘాల నాయకులు

చంపాపేట, ఏప్రిల్8: రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి తెగలకు ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఎంతో అభినం దనీయమని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్య క్షుడు వల్లబాయ్ ఉషాకిరణ్ అన్నారు. సోమవారం హైదరా బాద్‌లోని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో, రాష్ట్రంలోని పలు ఆదివాసి సంఘాల కన్వీనర్లు, కార్యవర్గ సభ్యులు, పలు జిల్లాల అధ్యక్షులు హాజరైన నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశంలో వల్ల బాయ్ ఉషాకిరణ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డుతూ...ప్రభుత్వం కొమరంభీం స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరే షన్, సంత్ సేవాలాల్ లంబాడా ఫైనాన్షియల్ కార్పొరేషన్, ఏకలవ్య స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఇదే విధంగా తమ గోడును గుర్తిం చిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు ఆదివాసి, గిరిజనుల తరపున కృతజ్ఞతలు అభినంధనలు తెలియజేస్తున్నాను అని అన్నారు. త్వరలో నాగర్ కర్నూల్ జిల్లాలో పెద్ద ఎత్తున ఆదివాసి, లంబాడా, సెంచు, ఎరుకల సంయుక్త ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ ఏర్పాటు చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తా మని అన్నారు.

స్టాఫ్‌నర్సు ఆత్మహత్య

ఎల్బీనగర్ , ఏప్రిల్ 8: సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ నర్సు ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. స్థానిక సరూర్‌నగర్ సాయితేజ దవాఖాలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రియా (23) స్టాఫ్ నర్సుగా పనిచేస్తోంది. ఆదివారం డ్యూటీ లేకపోవడంతో తన గదిలో ఉన్న ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఇటి వలే తను రాసిన టెస్టులో క్వాలిఫై కాకపో వడంతోనే మనస్తాపం చెంది ప్రియా ఆత్మ హత్యకు పాల్పడి ఉంటుందని భావిస్తు న్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమి త్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

బడంగ్‌పేట: ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రఘు తెలిపారు. సోమవారం బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో ఓటు వినియోగం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మేనేజర్ నాగేశ్ బాబు, ఆర్వో చంద్ర శేఖర్, టీఎంసీ, ఆర్‌పీలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

హయత్‌నగర్, ఏప్రిల్ 8 : అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్న ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. ఏపీ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా, దారకొండ నుంచి హైదరాబాద్‌లోని ధూల్‌పేట్‌కు అక్రమంగా గంజాయిని తరలిస్తున్నారు. పక్కా సమాచారం మేరకు ఎస్ఓటీ మహేశ్వరం జోన్ బృందం, హయత్‌నగర్ పోలీసులు హయ త్‌నగర్‌లోని హైవే బావర్చి వద్ద అనుమానాస్పదంగా ఉన్న సికింద్రాబాద్, కవాడిగూడకు చెందిన మోతీలాల్ నర్సింగ్ బాలాజీ సింగ్ అదుపులోకి తీసు కుని విచారించారు. బైక్, 11 కిలోల గంజాయి ప్యాకెట్లు, మొబైల్‌ను స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బాలికపై అసభ్య ప్రవర్తన..రెండేండ్ల జైలు

రంగారెడ్డి జిల్లా కోర్టులు,ఏప్రిల్4: తన తండ్రిని అకారణంగా దూషిస్తున్న తన సమీప బంధువు ఎద్దుల మహేశ్‌ను ప్రశ్నించిన బాలిక పై అసభ్యంగా ప్రవర్తిం చినందుకు రంగారెడ్డి జిల్లా పోక్సో ప్రత్యేక న్యాయస్థానం రెండు సంవత్సరాల జైలుశిక్ష అయిదు వేల జరిమానా విధిస్తూ, బాలిక కుటుంబానికి లక్ష రూపాయల పరిహారం అందించాలని తీర్పు ఇచ్చింది. యాచారం మండలం గున్‌గుల్ గ్రామానికి చెందిన బాలిక తల్లి తన బంధువుల శుభకార్యానికి మహేశ్వరానికి వచ్చింది. బంధువైన మహేశ్ అకారణంగా బాలిక తండ్రిని దూషిస్తుంటే ఆమె ప్రశ్నించింది. కోపోద్రిక్తుడైన మహేశ్ బాలిక చేయి పట్టుకుని అసభ్యంగా ప్రవర్తిచండంతో బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు దర్యాప్తు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.

వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

కందుకూరు. ఏప్రిల్ 8 : ఉపాధి హామీ కూలీలకు వసతులను కల్పిం చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అంకగాల్ల కుమార్ తెలిపారు. సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఒకవైపు అధికారులు కూ లీలు పని చేసే చోటనే వసతులను కల్పిస్తున్నట్లు చెబుతున్న ఇక్కడ మాత్రం ఆచరణలో అమలు కావం లేదని విమర్శించారు. మండు టెండల్లో కూలీలు పనులు చేస్తున్నా రని. కనీసం తాగునీరు లేక పోతు న్నారని విమర్శించారు. . కార్యక్ర మంలో నాయకులు కంటి శేఖర్. గాదె సత్తయ్య, భూమేశ్, సురేశ్ తది తరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ అదృశ్యం

బజ్జార్ (ఫైల్)

సైదాబాద్, ఏప్రిల్ 8 : ఇంట్లో భార్యతో గొడవపడి బయటకు వెళ్లిన ఆటో డ్రైవర్ అదృశ్యమైన సంఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం...నల్గొండ జిల్లా నేరేడు గొమ్ము మండల పరిధిలోని పడమటి తండాకు చెందిన నెనావత్ బజ్జార్ ఆటో డ్రైవర్. నగరానికి వలస వచ్చి సైదాబాద్ సింగరేణికాలనీ గుడిసెల్లో భార్య సంధ్యతో కలిసి నివాసముంటున్నాడు. కాన్పుకోసం పుట్టింటికి వెళ్లిన భార్యతో ఫోన్‌లో గొడవపడ్డ అతడు 6వ తేదీన ఇంటి నుంచి వెళ్లి పోయాడు. ఫోన్ స్విచ్ఛాఫ్ చేయటంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం వివిధ ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఫలితం లేకపోవటంతో సైదాబాద్ పోలీసు లకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT JUDGE, RANGAREDDY AT :: L.B. NAGAR ::
O.S.No. 1599 Of 2022
BETWEEN:
Lolakapuri Chandra Prakash and Another ...Plaintiffs
AND
Sara Krishnaiah and 3 others ...Defendants
NOTICE
To
B.Rukmini, W/o. Swamy, Aged about 60 years, Occup: House-Hold and Milk Business, R/o. H.No. 4-55, Vanasthalipuram, Hyderabad.
Take notice that the above named Petitioners / Plaintiffs filed a case against you for **SUIT FOR PARTITION AND SEPARATE POSSESSION** in respect of the suit schedule property_the case is coming for your appearance and Counter on **23-04-2024** at about **10.30 A.M.** in the above Hon'ble Court. If you are failed to appear on the said date and time before the Court either in person or through an Advocate, the matter will be decided against you on the material available in the file.
//BY ORDER OF THE COURT//
Sd/- **S.N.CHARY, S.ADITHYA AND A.LAXMINARAYANA**
Advocates
D.No. 48-599, Behind Shah Theatre, Ganesh Nagar, Chintal, Hyderabad, Telangana.